News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక : 19 | ఖమ్మం | మంగళవారం, మార్చి 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రత్యేక తెలంగాణ వల్ల కొత్తగా ఒరిగింది ఏంటి..?

# తెలంగాణకి అప్పులు తెలంగాణ ప్రజలకి తిప్పలు



- "ప్రజా పాలన అంటే ప్రతిపక్ష పార్టీనే కాదు ప్రజలను కూడా పట్టించుకోవాలి.! ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి.!"
- "అన్యాయం చేస్తే ఊరుకునేదే లేదు చట్టం ఎవరికి చుట్టం కాదని కబుర్లు చెప్పే ఈ' నా ప్రభుత్వాలు.!"
- "మరి ఇదే ప్రభుత్వాల వల్ల రోడ్డున పడుతున్న ఇసుక కాంట్రాక్టర్ల గతి ఏంటి.?"
- "కొందరికి లబ్ధి చేకూర్చడం కోసం, మరెన్నో కుటుంబాలను ఆర్థికంగా రోడ్డున పడేస్తున్న ప్రభుత్వ నిర్ణయాలు.!"
- "ఇసుక కాంట్రాక్టర్ల విషయంలో ప్రభుత్వం ఆనాటి నుంచి' ఈనాటి దాకా.! కొత్తగా యలగపెట్టింది ఏంటి.?"
- "ఇసుక లిఫ్టింగ్ టెండర్లకు అడుగు వెనక్కి వేయడమే సరైన మార్గం అన్నట్టుగా కాంట్రాక్టర్ల ప్రవర్తన"
- "700 కోట్లకు పైగా ఆగిపోయిన ఇసుక సొసైటీ బిల్లులు, మేము బాధ్యులం కాదు అంటూ ఫైళ్లను అటుకెక్కించిన ప్రస్తుత పాలకులు"
- "ప్రభుత్వాలని అడగలేక.! అప్పులోళ్ళని ఆపలేక.! ఇక మరణమే శరణం అంటున్న ఇసుక కాంట్రాక్టర్స్."
- "ఇదే కొనసాగితే తెలంగాణలో ఇసుక సొసైటీలు నిలుస్తాయా.?"




వివరాలు 2లో..

"ములుగు జిల్లా సి.కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"
ఇరు తెలుగు రాష్ట్రాల ఉమ్మడికాల వేదవిలో తెలంగాణ వనరులు అపహరించబడుతున్నాయని, బంగారు తెలంగాణ సంపద కాస్త పక్కదారులకి తరలిస్తున్నారని, గొంతెత్తి ప్రత్యేక తెలంగాణ కావాలి.! ప్రత్యేక తెలంగాణ రావాలి.! ప్రత్యేక తెలంగాణతో మాత్రమే తెలంగాణలోని ఆర్థిక సమస్యలకి మరియు తెలంగాణ నిరుద్యోగి సంఖ్య తగ్గించేందుకు ప్రత్యేక తెలంగాణతో మాత్రమే సమస్యకి పరిష్కార మార్గం దొరుకుతుందని, ఊహించి భావించిన నా తెలంగాణ యోధుల గళం ఏ మూలకుపోయనల్లాబీ నలుదిక్కుల వనరులతో ఆదాయానికి అడ్డాగా ఉన్న, నా తెలంగాణ సంపాదనను ప్రభుత్వాల పేరుతో కులమత ప్రస్తావనతో తెలంగాణ బిడ్డలను మోసం చేస్తూ, బొజ్జగిస్తూ, నా తెలంగాణ ఆదాయం మొత్తం అపహరిస్తున్నారని, అందువలనే తెలంగాణలో నిరుద్యోగుల వ్యవస్థ పెరిగిపోయిందని, తెలంగాణ భావి భవిష్యత్ తరాల కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేసి భవిష్యత్ తరాల కోసం బంగారు తెలంగాణను సాధించి తెలంగాణ పాలకులకు ముట్ట పెడితే' ప్రత్యేక తెలంగాణను సాధించిన తర్వాత కూడా తెలంగాణ అభివృద్ధి కోసం ఇతర దేశాల వైపు ఆశగా చూడాల్సిన ప్రస్తుత దుస్థితి నా తెలంగాణ పరిస్థితి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం

## ఎల్ఆర్ఎస్ కట్టొద్దన్నారు కదా.. ఇప్పుడు ఎలా అడుగుతున్నారు?

- ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చారని ఆరోపణ
- ప్రతిపక్షంలో ఉన్నపుడు ఉచితంగా చేస్తామన్నారని గుర్తుచేసిన కేటీఆర్
- ఈ నెల 6న అసెంబ్లీ ముందు, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా




వివరాలు 2లో..

5వేల 192 మందికి ఉద్యోగ

## నియామక పత్రాలు

- నాకు ఇంగ్లీష్ రాదని అవహేళన చేస్తున్నారు... ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివి సీఎంను అయ్యా: రేవంత్ రెడ్డి
- తాను గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ స్కూళ్లలో చదవలేదని చురక
- ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాధనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులది కీలక పాత్ర అన్న ముఖ్యమంత్రి

వివరాలు 2లో..



## లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులు శిక్షార్హులే

ఎంపీ, ఎమ్మెల్యేల లంచాల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- 1998లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టేసిన న్యాయస్థానం
- అలాంటి కేసుల నుంచి రక్షణ కల్పించలేమని స్పష్టీకరణ
- తీర్పు వెలువరించిన సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం
- పీవీ నరసింహారావు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసిన జేఎంఎం సభ్యులకు సుప్రీం రక్షణ

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా ఎలాంటి మార్పు లేదు

మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అన్న మోదీ

కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కవుతోందని ఆరోపణ

140 కోట్ల మంది ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్య




సీకే న్యూస్ హైదరాబాద్ : త్వరలో జగనున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లను గెలవాలని ప్రధాని అన్నారు. ఆదిలాబాద్ లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ... ఇది ఎన్నికల సభ కాదని, అభివృద్ధి ఉత్సవ సభ అని చెప్పారు. 15 రోజుల వ్యవధిలో 5 ఎయిమ్స్ లను ప్రారంభించామని తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదని చెప్పారు. మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని మోదీ అన్నారు. దేశంలో 7 మెగా టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని... ఇందులో ఒకటి తెలంగాణలో పెడుతున్నామని చెప్పారు. తెలంగాణలో సమ్మక్క సారక్క పేరుతో గిరిజన యూనివర్శిటీని స్థాపించామని తెలిపారు.

వివరాలు 2లో..

## మోదీ ఫేక్ హిందువు..

అందుకు ఇదే నిదర్శనం.. ఉదాహరణతో వివరించిన లాలూ ప్రసాద్



- తల్లి హీరాబా మోదీ చనిపోయినప్పుడు మోదీ గుండుకొట్టించుకోలేదన్న లాలు యాదవ్
- మోదీ నెపో నెపోటిజం వ్యాఖ్యలపైనా ఆర్జేడీ కామెంట్స్
- పాట్నాలో నిర్వహించిన జన్ విశ్వాస్ మహా ర్యాలీలో వ్యాఖ్యలు
- హాజరైన విపక్ష నేతలు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ నిజమైన హిందువు కాదని పేర్కొన్న ఆయన అందుకు ఉదాహరణ కూడా చెప్పారు. ఆయన తల్లి హీరాబా మోదీ డిసెంబరు 2022లో చనిపోయినప్పుడు మోదీ గుండు కొట్టించుకోలేదని గుర్తు చేశారు. హిందూ సంప్రదాయం ప్రకారం తల్లిదండ్రులు చనిపోయినప్పుడు గుండు కొట్టించుకోవడం

# ఎల్ఆర్ఎస్ కట్టొద్దన్నారు కదా.. ఇప్పుడు ఎలా అడుగుతున్నారు?

కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడుతూ ప్రజలను మోసం చేశారని తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరిస్తోందని, తద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది కరెక్టేనని చెప్పకనే చెబుతోందని అన్నారు. దీనికి ఎల్ఆర్ఎస్ ను ఉదాహరణగా పేర్కొన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ కట్టొద్దన్న నేతలే నేడు గడువు విధించి మరీ వసూలు చేయాలని నిర్ణయించారని ఆరోపించారు.

ఎల్ఆర్ఎస్ అన్యాయమని, ప్రజల రక్తం తాగడమేనని, వేల కోట్లు దోచుకోవడానికేనని ప్రతిపక్షంలో వున్నప్పుడు ఆరోపించిన భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి బ్రదర్స్.. ఇప్పుడు ఉపముఖ్యమంత్రి, మంత్రులుగా ఉన్నారని కేటీఆర్ చెప్పారు. కష్టపడి దాచుకున్న సొమ్ముతో ప్రజలు కొనుక్కున్న ప్లాట్ లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్నికల ముందు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆయనే ఎల్ఆర్ఎస్ కట్టాల్సిందేనని చెబుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భట్టి, సీతక్క, కోమటిరెడ్డి బ్రదర్స్ ఎల్ఆర్ఎస్ పై మాట్లాడిన వీడియోలను కేటీఆర్ మీడియాకు చూపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ విధానంపై ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తప్పకుండా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా ఎల్ఆర్ఎస్ కట్టాల్సిందేనని ప్రభుత్వం అనధికారికంగా

గడువు విధించినట్లు తమకు సమాచారం ఉందని, దీనిపై పార్టీ తరపున న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలంటూ గతంలో కాంగ్రెస్ చేసిన డిమాండ్ ను ఇప్పుడు వారికే వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయాలంటూ ఈ నెల 6న అసెంబ్లీ ముందు, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ధర్నా చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ప్రజలు తమకు మద్దతుగా నిలవాలని, పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఎంపీ, ఎమ్మెల్యేల లంచాల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఎంపీ, ఎమ్మెల్యేల లంచాల కేసులో సుప్రీంకోర్టు ఈ రోజు సంచలన తీర్పు వెలువరించింది. ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులకు ఎలాంటి మినహాయింపు ఉండదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. చట్టసభల్లో ఓటు వేయడానికి, ప్రశ్నలు అడిగేందుకు లంచం తీసుకున్న కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు రక్షణ కల్పిస్తూ 1998లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా పక్కన పెట్టేసింది. పార్లమెంటరీ అధికారాల ద్వారా లంచం రక్షింపబడదని పేర్కొన్న న్యాయస్థానం.. 1998 నాటి తీర్పు వివరణ రాజ్యాంగంలోని 105, 194 ఆర్టికల్స్‌కు విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రతినిధులు భయం లేకుండా పనిచేసేందుకు ఈ రెండు అధికరణలు వారికిప్రాసిక్యూషన్ నుంచి చట్టపరమైన మినహాయింపును అందిస్తాయి. పీవీ నరసింహారా వు కేసు తీర్పుతో తాము విభేదిస్తున్నట్టు రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. పార్లమెంటులో ఓటు వేసేందుకు, లేదంటే ప్రసంగించేందుకు లంచం తీసుకున్నారనే ఆరోపణలపై చట్టసభ్యుడికి మినహాయింపునిస్తూ ఇచ్చిన తీర్పు విస్తృత పరిణామాలు కలిగి ఉందని, కాబట్టి దానిని రద్దు చేసినట్టు సీజేఐ స్పష్టం చేశారు.

**అసలింతకీ ఏంటా కేసు?**

జులై 1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా అనుకూలంగా 265, వ్యతిరేకంగా 251 ఓట్లు రావడంతో ప్రభుత్వం స్వల్ప తేడాతో గట్టెక్కింది. ఇది జరిగిన ఏడాది తర్వాత ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి ఝార?ండ్ ముక్తి మోర్చా ఎంపీలు పీవీ నరసింహా రావు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసేందుకు లంచం తీసుకున్నారన్న ఆరోపణలు చుట్టుము ట్టాయి. ఈ కేసులో 1998లో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ పైన పేర్కొన్న రెండు అధికరణల ద్వారా ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు లభిస్తున్నట్టు పేర్కొంది. కాగా, తాజా తీర్పులో సీజేఐ జస్టిస్ డీవై చంద్ర ్చూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం నాటి తీర్పుతో విభేదించింది. పార్లమెంటరీ అధికారాల ద్వారా లంచం కేసులో చట్టసభ్యులు మినహాయిం పు పొందలేరని స్పష్టంగా తీర్పు చెప్పింది.

# ప్రత్యేక తెలంగాణ వల్ల కొత్తగా ఒరిగింది ఏంటి.?

# తెలంగాణకి అప్పులు తెలంగాణ ప్రజలకి తిప్పలు

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి రాష్ట్రాలను రెండు రాష్ట్రాలుగా విభజించిన, తెలంగాణ బిడ్డల బతుకులు మాత్రం బానిస బతుకులే' రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ అధికారులకు ఏమో జీతాలు సరిగ్గా పడక ఒకపక్క, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పెట్టుబడులు పెడుతున్న కాంట్రాక్టర్స్ కి సకాలంలో బిల్లులు అందించక, తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా విభజిస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది అన్న దొరల మాటలు ఎటుపాయే, ప్రజల పట్ల ఆలోచించి పథకాల ఎర వేస్తున్నారే కానీ, అర్హుడైన లబ్ధిదారికి పథకం

అందేసరికి బడ్జెట్ లేదని ప్రభుత్వాలు పాత పాటే పాడేస్తూ దాటిస్తున్నాయి. నిరుద్యోగి వ్యవస్థను అరికట్టేందుకు మరియు గిరిజన బిడ్డలకు లబ్ధి చేకూర్చడం కోసం ఇసుక సొసైటీ పేర్లతో పథకాలను ప్రభుత్వాలు సృష్టిస్తున్నాయే కానీ, పథకాలను నిరంతరం కొనసాగించేందుకు, ఎంపిక అవుతున్న ఏ ప్రభుత్వం కూడా కృషి చేయట్లేదు, కొందరికి లబ్ధి చేకూర్చడం కోసం మరెన్నో కుటుంబాలను ఆర్థికంగా రోడ్డున పడేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ సాధించినప్పటికీ, తెలంగాణ బిడ్డల లబ్ధి పొందాలంటే మాత్రం పెట్టుబడులకు పక్క రాష్ట్ర వాసుల పైనే ఆధారపడి నడిపిస్తున్న ఇసుక సొసైటీలు, బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి ఇసుక సొసైటీలపై పెట్టుబడి పెట్టేందుకు, వస్తున్న తెలుగు రాష్ట్రాల ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్ల తిప్పలు అయితే తెలంగాణలో అంతా.! ఇంతా.! కాదు వ్యాపారం చేసుకుని నాలుగు రూపాయలు వెనకేసుకుందామని కుటుంబాలను వదిలి రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి, ఊరు కానీ ఊరు వచ్చి, తిని తినక వెలుగు చీకటి అనే తేడా లేక, సాగు చేస్తున్న పొలాలను, నివసిస్తున్న ఇళ్లను, తనకా పెట్టి, సొమ్ములన్నీ తీసుకువచ్చి తెలంగాణలోని ఇసక సొసైటీలపై పెట్టుబడులు పెడుతుంటే" తెలంగాణ పాలకులు ఇసుక బిల్లుల పట్ల ప్రవర్తించే తీరుపై రేసింగ్ కాంట్రాక్టర్లు సొమ్మసిల్లిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. పక్క రాష్ట్రాల నుంచి వచ్చి పెట్టుబడులు పెడుతుంటే" సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అనే విధంగా తెలంగాణ పాలకులు మాత్రం ఆదాయం పేరుతో పన్నుల పేరుతో ఇసుక సొసైటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని జమ చేస్తున్నారే కానీ, 10 సంవత్సరాల నుంచి ఆగిపోయిన ఇసుక సొసైటీ బిల్లులు దాదాపు 700 వందల కోట్లు బిల్లులు మాత్రం కదిలించలేకపోయారు. ఇసుక సొసైటీ టెండర్ వేసేందుకు మాత్రం మొగ్గు చూపే ఈ ప్రభుత్వం ఇసుక కాంట్రాక్టర్ల బిల్లులు అందించడంలో ఎందుకు వెనక పడుతుంది, ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఇతర దేశాల నుంచి వచ్చే, ప్రతి ఎన్.ఆర్.ఐ అడుగులు కూడా వెనక్కి పోతాయి. ఒకవేళ అదే జరిగితే తెలంగాణ రాష్ట్రంలోని భావి భవిష్యత్ తరాల కోసం ప్రాణత్యాగం చేసిన ఆ యోధుల ఆత్మఘోషిస్తుంది అంటూ, పలు గిరిజన సంఘాలు వాపోయాయి. ఇకనైనా ప్రభుత్వాలు మొద్దు నిద్రను వీడి పదవి కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తూ, పథకాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలంటూ తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

# మోదీ ఫేక్ హిందువు..

- మొదటి పేజి తరువాయి

ఆచారమని పేర్కొన్నారు.

పాట్నాలోని గాంధీ మైదాన్‌లో నిర్వహించిన 'జన్ విశ్వాస్ మహా ర్యాలీ'లో లాలూ యాదవ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా విపక్షాలకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.

మోదీ చేసిన నెపోటిజం (బంధుప్రీతి) వ్యాఖ్యలపైనా లాలు గట్టిగా స్పందించారు. ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారు ఆయన వ్యాఖ్యలతో అవమానానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు కిడ్నీ దానం చేసిన కుమార్తె రోహిణిని లాలూ ఈ సందర్భంగా ప్రశంసించారు.

## కేసీఆర్ కీలక సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గైర్హాజరు

తెలంగాణ భవన్‌లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గైర్హాజరయ్యారు. ఆయన హాజరు కాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు తావిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి తెల్లం వెంకట్రావు ఒక్కరే గెలిచారు. ఈయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయంలోనే కాంగ్రెస్ నేతలను కలిశారు. నిన్న కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇప్పుడు కేసీఆర్ కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు.

# శృంగవరపుకోటలో వైసీపీకి షాక్...

అధికార వైసీపీని వీడి టీడీపీలోకి వస్తున్న వారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం వైసీపీలో ఇమడలేమంటూ టీడీపీ వైపు చూస్తున్నారు. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అర్ధాంగి సుధారాణి నేతృత్వంలో వివిధ స్థాయిల వైసీపీ నేతలు నేడు టీడిపిలో చేరారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో వారంతా టీడీపీలోకి వచ్చారు. లోకేశ్ వారికి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఇందుకూరి సుధారాణి, 15 మంది సర్పంచులు, 17 మంది ఎంపీటీసీలు, ఐదుగురు కన్వీనర్లతో సహా 150 మంది వైసీపీ నేతలు ఇవాళ భారీ కాన్వాయ్ తో ఉండవల్లిలోని చంద్రబాబు వద్దకు నివాసానికి చేరుకున్నారు. వారందరికీ లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీతో కలసి పనిచేసే వారికి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చిన వారిని కలుపుకొని టీడీపీ గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. గత ఎన్నికల్లో జగన్ ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ... ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని లోకేశ్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యానని తెలిపారు. వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

"చంద్రబాబునాయుడు గారు వస్తున్నా మీకోసం పాదయాత్రలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని 2014-19 నడుమ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్ర చేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. జగన్ పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్ లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవంతో పాటు

గౌరవ వేతనం పెంచుతాం. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా" అంటూ లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.కోట ఎంపీపీ సంధి సోమేశ్వరరావు, ఎంపీటీసీ లాగుడు లక్ష్మి, ఎంపీటీసీ మోపాడ గౌరీశ్వరి, ఎంపీటీసీ-1 దారా గిరి, ఎంపీటీసీ-2 మజ్జి దేవి, ఎంపీటీసీ-4 వాకాడ సింహాచలం, ఎంపీటీసీ-5 మోపాడ సునీత, ఎంపీటీసీ-6 బి.ఆదిలక్ష్మి, ఎంపీటీసీ భోజంకి వెంకటలక్ష్మి, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్ లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొబ్బిన త్రినాథమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

# టెట్, టీఆర్టీ షెడ్యూల్ మార్చండి

ఏపీలో టెట్, టీఆర్టీ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ను మార్చాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. రెండు పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. రాత పరీక్ష తర్వాత విడుదల చేసే కీ పై అభ్యంతరాల స్వీకరణకు కూడా సమయం ఇవ్వాలని పేర్కొంది. 2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని... అయితే, ఇప్పుడు మాత్రం హడావుడిగా పరీక్షలు నిర్వహిస్తున్నట్టుగా ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. టెట్ తర్వాత టీఆర్టీకి రెడీ కావడానికి తగినంత సమయం లేదంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ రాశారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు షెడ్యూల్ మార్చాలని ఆదేశాలు జారీ చేసింది.

# మేడారం హుండీల లెక్కింపు.. ఐదు రోజుల్లో 11 కోట్ల 25 లక్షల 70వేలు

మేడారం జాతర హుండీల లెక్కింపు ఐదో రోజు పూర్తియింది. సోమవారం (మార్చి 4) ఐదో రోజు లెక్కింపు లో భాగంగా 76 హుండీలను లెక్కించారు అధికారులు. ఐదోరోజు 9లక్షల 67 వేల ఆదాయం వచ్చింది.నగదును బ్యాంకులో డిపాజిట్ చేశారు దేవాదాయ శాఖ అధికారులు. మేడారం జాతరలో రికార్డు స్థాయిలో భక్తుల నుంచి కానుకల రూపంలో ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు జరిగిన లెక్కింపులో 11 కోట్ల 25 లక్షల 70 వేల ఆదాయం వచ్చింది. మేడారం మహాజాతర హుండీల లెక్కింపు చివరి దశకు చేరుకుంది. మహాజాతర కోసం ఏర్పాటు చేసిన 540 హుండీల్లో ఇప్పటివరకు 481 హుండీలు లెక్కించారు. లెక్కించేందుకు మరో 59 హుండీలు మాత్రమే ఉన్నాయి. మరో రెండు రోజుల్లో హుండీల లెక్కింపు పూర్తి కానుందని అధికారులు చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన లేదు

కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై ఏమాత్రం అవగాహన లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమ ర్శించారు. తెలంగాణ భవన్‌లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యనేతలతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే కాలం మన బీఆర్ఎస్‌దేనని విశ్వాసం వ్యక్తం చేశారు. కరీంనగర్ తర్వాత ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. పార్టీ నేతలు కలిసికట్టుగా పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలని సూచించారు.

# 5వేల 192 మందికి ఉద్యోగ నియామక పత్రాలు

తనకు ఇంగ్లిష్ రాదని కొంతమంది అవహేళన చేస్తున్నారని... కానీ తాను ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివి... ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లెక్చరర్లు, టీచర్ల ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం మూడు

నెలల్లోనే 30వేల మందికి నియామక పత్రాలను అందించిందన్నారు. రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడింది ఈ ఎల్బీ స్టేడియంలోనే అన్నారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులది కీలక పాత్ర అన్నారు. విద్యార్థులు, యువత త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందన్నారు. తెలంగాణ ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని యువత భావించిందని, కానీ గత పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన కుటుంబం... యువత ఆకాంక్షలు నీరుగార్చిందన్నారు.

తాను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదువుకున్నానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పోరేట్ స్కూళ్లలో చదవలేదని చురక అంటించారు. గత ప్రభుత్వం వేలాది గురుకులాలు నిర్మించామని గొప్పగా చెప్పుకుందని... కానీ ఒక్క శాశ్వత భవనం లేదని విమర్శించారు. వసతులు లేక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారు చేపలు, గొర్రెలు, బర్రెలు మాత్రమే పెంచాలన్నట్లుగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. రేషనలైజేషన్ పేరిట కేసీఆర్ ఆరు వేల పాఠశాలలను మూసివేశారని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓబీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నిటినీ ఒకే క్యాంపస్‌లో ఒక యూనివర్సిటీ మోడల్‌లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా ఎలాంటి మార్పు లేదు

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని... ఈ ప్రాజెక్ట్ విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కవుతోందని చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పాలనలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. గతంలో మీరు తిన్నారు... ఇప్పుడు మేం తింటాం అనే రీతిలో కాంగ్రెస్ ఉందని చెప్పారు. 140 కోట్ల మంది ప్రజలే తన కుటుంబమని... ప్రజల కలలను సాకారం చేసేందుకు తాను పని చేస్తానని అన్నారు.

## ముంబైలో తెలంగాణ రాష్ట్ర సత్తా చాటిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల

● ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రాండ్ మాస్టర్ వీరాచారి







**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం :మార్చ్ 4 ( సి కె న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: మహారాష్ట్రలోని ముంబైలో జరిగిన 6వ ఆల్ ఇండియా కుంగ్ ఫు,కరాటే జూడో చాంపియన్షిప్ బి వై ఎం ఏ కప్ 2024 బ్రేవ్ యూత్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన కుంగ్ ఫు పోటీలలో షాద్నగర్ కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు నలుగురు మొదటి బహుమతి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. జంగం జశ్వంత్ , జంగం సాత్విక్, రాహుల్,ప్రేమ్ కుమార్ లు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రాండ్ మాస్టర్ వీరాచారి మాట్లాడుతూ కుంగ్ ఫు మానసిక శారీరక ఉల్లాసానికి బాలబాలికలకు ఆత్మరక్షణకై ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజు మాస్టర్, హైమాద్ మాస్టారు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 4 సీసీ కెమెరాలు వితరణ.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,** ఇటీవల భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ పట్టణంలో ఉన్న అన్ని ఆటో యూనియన్ల తో ఓ సమావేశం నిర్వహించి, ప్రతి ఆటో అడ్డలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాల్సిందిగా ఆయన కోరారు. దానికి స్పందించి భద్రాచలం పట్టణంలోని శ్రీనివాస నర్సింగ్ హెూం అధినేత డా.మోహన్ రావు 3 సీసీ కెమెరాలు, ఆర్టీసీ ఇన్ గేట్ ఆటో యూనియన్ సభ్యులు 1 సీసీ కెమెరాల ను భద్రాచలం ఏ ఎస్ పీ పరితోష్ పంకజ్ కి అందించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడుతాయని, నేర రహిత సమాజం కోసం ప్రతి ఒకరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 10 మందితో సమానమని, నిఘా వ్యవస్థను కాపాడటానికి భద్రాచలం పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలను వితరణగా అందించిన శ్రీనివాస నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు హర్షవర్ధన్ , ఆర్టీసీ ఇన్ గేట్ ఆటో యూనియన్ సభ్యులను, అదే విధంగా సీసీ కెమెరాలు వినియోగం పై ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన కల్పించిన భద్రాచలం ట్రాఫిక్ సిబ్బందిని భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ అభినందించారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## భౌతిక కాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**సోమవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామంలో అరేం వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల పరిధిలోని. గ్రామాలను పర్యటించిన.

● డబ్ల్యూహెచ్వో.
● ఎక్స్టర్నల్. మోనిటర్ ఆఫీసర్. డాక్టర్ స్రవంతి..




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు సుంకిశాల. మర్లపాడు. పహిల్మాన్ పురం. రెడ్లరేపాక. పల్లెంపు. వలిగొండ ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించినారు..

డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఈ విషయం ప్రతి తల్లిదండ్రులు గమనించాలని. భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలని ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ప్రాథమిక హాస్పిటల్ డాక్టరు స్వర్ణలత మరియు సూపర్వైజర్ సువర్ణ కుమారి.వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మార్చ్ 11న భద్రాచలానికి సీఎం రేవంత్ రెడ్డి...

● బూర్గంపాడు వద్ద ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,**సీ.ఎం గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు రానున్నట్లు సమాచారం. 11వ తేదీన భద్రాచలం సీతారామచంద్ర స్వామిని దర్శించుకుంటారు. అనంతరం బూర్గంపాడు వద్ద ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడతారు. తర్వాత జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సీఎం పర్యటన పై ఒకటి, రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది సమాచారం తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది...

## ఖమ్మం మార్కెట్లో దళారుల జరుగుతున్న దోపిడిని అరికట్టాలి.

ధర్నా చేస్తున్న న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ నాయకులపై లాఠీచార్జి అక్రమ అరెస్టులను ఖండించండి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం మార్కెట్ లో జరుగుతున్న దళారుల అక్రమ దోపిడిని అరికట్టాలని ధర్నా చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పాల్వంచ లోని నటరాజ్ సెంటర్లో కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం మార్కెట్ లో దళారుల దోపిడిని అరికట్టాలని,

పత్తి మిర్చికి కనీస మద్దతు ధర ఇవ్వాలని,మార్కెట్లో రైతులకు మంచినీటి వసతి ఉచిత భోజనం విశ్రాంతి భవనాలు కల్పించాలని, రైతుల రుణమాఫీని రద్దు చేయాలని అనేకసార్లు ప్రభుత్వాలకు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయింది. మార్కెట్ కు వచ్చిన రైతులు అర్ధాకలితో అలమటిస్తూ రక్షణ లేకుండా ఎండలోనే విశ్రాంతి తీసుకుంటూ అష్ట కష్టాలు పడుతున్నారు. వీటిపై సర్వే చేసిన న్యూ డెమోక్రసీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే రైతులు అధిక సంఖ్యలో కదిలి వారి హక్కులకై ధర్నా నిర్వహిస్తున్న రైతులపై మరియు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు తో పాటు ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు,ఏ ఐ కే యం యస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్ వెంకటరామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్,డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వై,జానకి,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు వెంకన్న,సుభాన్,పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ఉమా శంకర్లి లతో పాటు మరి కొంత మందినీ అక్రమంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు వీరిని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో రైతుల సమస్యలను పరిష్కరించే నాథుడే లేడని వారన్నారు రైతుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడే ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశలో ప్రభుత్వాలు ఆలోచించకపోగా రైతుల్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో కూడా మోసం చేస్తున్నాయి. ఈ దేశంలో మోసపోయే వాళ్లు ప్రధానంగా ఎవరైనా ఉన్నారు అంటే అది రైతులు మాత్రమేనని వారన్నారు అందుకే రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు ఈ సమస్యలపై కొట్లాడుతున్న న్యూడెమోక్రసీ నాయకులపై ఉక్కు పాదం మోపి అక్రమ అరెస్టులను చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే నాయకుల్ని విడుదల చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వీరమల్ల మల్లయ్య,వీరస్వామి ఉంగరావ్, మంగయ్య,పద్మ,వినోద,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం లు పనితీరు పై జిల్లా వ్యాప్తంగా ప్రదర్శన లు.. జిల్లా కలెక్టర్ AS దినేష్ కుమార్



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**ఈ రోజు 4..3..24 సోమవారం నాడు ఒంగోలు నగరం భాగ్యనగర్ నందు గల ఈవీఎం గోడౌన్ లో ఉన్న ఈవీఎం లను జిల్లా కలెక్టర్ %ూూ% దినేష్ కుమార్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో

ఈవీఎం లను బయటకు తియ్యటం జరిగింది, వీటిని జిల్లా వ్యాప్తంగా వీటిని అన్ని నియోజకవర్గలలో ప్రజలకు వీటిని ఏ విదంగా రాబోయే ఎన్నికల్లో ఉపయోగించాలో ఓటర్లకు ప్రదర్శన ల రూపంలో చూపించే కార్యక్రమం కొరకు జిల్లా లోని అన్ని మండలాల నుండి వచ్చిన తాసిల్దార్లకు పంపిణి చెయ్యటం జరిగింది. ప్రతి నియోజకవర్గం కి ఒక సెట్, బ్యాలేట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, %ఎఎ% ప్యాడ్ లను %ూజు=ా% లకు తాసిల్దార్లకు ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమం లో జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రసూల్, బీజేపీ.. బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, టీడీపీ స్వరూప్, కాలీషా బేగ్,సిపిఎం రఘురామ్,మండల తాసిల్దార్లు ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో పొలాలకు నీళ్లు లేక

**రామన్నపేట సి కే న్యూస్ ప్రతినిధి గడ్డం నాగరాజు ఫిబ్రవరి 4:**సీఎం రేవంత్ రెడ్డి రైతులందరూ 24 గంటలు మాకు మోటార్లకు కరెంటు ఇవ్వాలని రైతులు మొత్తం డిమాండ్ చేస్తా ఉన్నారు తక్షణమే ఈ తెలంగాణ గవర్నమెంట్ సీఎం రేవంత్ రెడ్డి ఈ యొక్క సమస్యని పరిష్కరించాలని వెంటనే 24 గంటల కరెంటు ని ఇవ్వాలని ప్రజలందరూ కూడా డిమాండ్ చేస్తా ఉన్నారు

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

వల్లబోతు నారాయణ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి 4** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నారని ధర్మోజిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం అమలు చేసిందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేసిందన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200యూనిట్లకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఈ నెలలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నిరుపేదల ఇళ్ళల్లో కరెంటు కష్టాలను తీర్చి, వెలుగులు నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అధికారం చేపట్టిన 100రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రామన్నపేట పట్టణ కేంద్రంలోని



**రామన్నపేట సి కే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4**

13.14వార్డులలో నీ ఎస్సీ కాలనీ లో మెగా బస్తీ సంపర్క్అభినవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశం పురోగతి చెందుతుందని అభివృద్ధి చెందుతున్న దేశాలలో భాగంగా భారతదేశాన్ని నిలిపిన ఘనత నరేంద్ర మోడీ గారిదని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దేశంలో 370 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలంగాణలో అత్యధిక స్థానాలను గెలుపొందించాలని అన్నారు అదేవిధంగా విశ్వకర్మ యోజన టీం ని చేతి వృత్తుల వారు అందరూ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కోరారు అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా డా "బూర నర్సయ్య గౌడ్ టికెట్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు భువనగిరి పార్లమెంట్ ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి

# గోదావరి నది వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి...

## ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**గోదావరి నది వరద ముంపు బాధితులకు, ఇండ్లు లేని నిరుపేదలకు సురక్షిత ప్రాంతాల్లో ప్రత్యామ్నయం ఇంటి స్థలాలు కేటాయించాలి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం స్పందించాలి ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేత పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల,బూర్గంపాడు, మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల గోదావరి నది వరద ముంపు బాధితులకు ఇండ్లు లేని నిరుపేదలకు సురక్షిత ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదిక కావాలని శుభవార్త వినాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి మణుగూరు లోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం సబ్ డివిజన్ నాయకురాలు పెదగొని ఆదిలక్ష్మి మరియు ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) భద్రాచలం డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం గోదావరి వరద కనీ వినీ ఎరుగని రీతిలో 71.3 అడుగులు వరద ప్రవాహించింది భద్రాచలం, మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లో గోదావరి పరివాహక ప్రాంతాల్లో 103 గ్రామాలు వరదలో చిక్కుకున్నాయని ఈ విపత్తు సందర్భంగా నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ (తాజామాజీ) భద్రాచలంలో ముంపు ప్రాంతాలను సందర్శించి క్లౌడ్ బరస్ట్ అని భయపెట్టడంతోపాటు తక్షణ సహాయంగా పదివేల రూపాయలు ప్రకటించడంతో పాటు బాధితులకు ప్రతి ఒక్కరికి సురక్షిత ప్రాంతాలలో పక్కా గృహాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని కానీ ఆ హామీలు అమలు కాక నీటి మూటలు అయ్యాయనీ వారు వాపోయారు, చివరికి రాష్ట్ర గవర్నర్ తమిళ సై గారు కూడా ఆనాడు ఇచ్చిన హామీని నిలబెట్టుకో లేకపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ జోడోయాత్ర సందర్భంగా కూడా రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసి తమ సమస్యను విన్నవించామని గుర్తు చేశారు, ఎన్నో ఆశలతో తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు, జిల్లా మంత్రులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి కూడా తమ ఇబ్బందులు తెలుసని సమస్యల పరిష్కారానికి వారు కూడా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా నాగేంద్ర కమిటీ సిఫారసుల మేరకు గోదావరి నది వరద ముంపు బాధిత అర్హులందరికీ సురక్షిత ప్రాంతాలలో పక్కా గృహాలు మంజూరు చేయాలని, గోదావరికి ఇరువైపులా ఈ ప్రాంతంలో 16 కిలోమీటర్ల పొడవునా కరకట్ట నిర్మాణానికి, 1700 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని, పాత కరకట్ట మరమ్మతులు చేయాలని కోరారు, అలాగే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించని కారణంగా గోదావరి ముంపు బాధితులు పి ఓ డబ్ల్యు నాయకత్వాన బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ పరిధిలో సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో భూమి చదును చేసుకుని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని చింతలక్ష్మీ నగర్ అని గ్రామానికి నామకరణం కూడా చేసుకున్నారని కానీ ఒకవైపు ఫారెస్ట్ అధికారులు మరోవైపు నీటిపారుదల శాఖ (ఇరిగేషన్)అధికారులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయమని తమపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని శాశ్వత పరిష్కారం చూపే వరకు గ్రామస్తులపై అధికారుల ఒత్తిడి చేయకుండా చూడాలని తగు ఆదేశాలు జారీ చేయాలని,తాగునీటి వసతి ఇతర సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని తమ గ్రామాన్ని గౌరవ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు ఒకసారి సందర్శించాలని వారు కోరారు, ఎంతో ఓపికగా తమ కష్టాలు విన్న ఎమ్మెల్యే గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని సమన్వయపరచగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కోడిమ రాధా,ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 8వ తేదీ "శ్రీగిరి గిరి ప్రదక్షిణ".

- 8వ తేది శివరాత్రి అత్యంత పుణ్యదినం
- కమిటీ అధ్యక్షులు. రాధా రమణ గుప్తా జంధ్యం
- శివరాత్రి, శ్రవణా నక్షత్రం, శుక్రవారం కలసిన పుణ్యదినం.
- స్వామి వారి దర్శనం అత్యంత శుభప్రదం.



**సి కే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4:**శ్రీ గిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల స్వామివారి నక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు శ్రీగిరి పాదపీఠం వద్ద గల శ్రీ బాపూజీ గోసంరక్షణ సంఘం గో శాల వద్ద నుండి ప్రారంభమై స్థానిక కోర్టు సెంటర్, జిల్లా కేంద్ర గ్రంథాలయం, కేశవ స్వామి పేట దేవాలయంల మీదుగా... భగీరథ సెంటర్ భగీరథ మహర్షి విగ్రహం ముందుగా... సీతారాంపురం శర్మ కాలేజీ క్రికెట్ గ్రౌండ్, గద్దలగుంట, కొణిజేడు బస్టాండ్ మీదుగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు భాజా భజంత్రీలతో, శంకు చక్ర నామాలు, పసుపు వర్ణ పతాకాలు పట్టుకొని స్వామివారిని స్తుతిస్తూ, నామస్మరణతో శ్రీ గిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగునని హిందూ ధార్మిక సంస్థయైన శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధారమణ గుప్తా జంధ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 8వ తేదీ శుక్రవారం అత్యంత పుణ్య పర్వదినం శివరాత్రి అని తెలిపారు. ఒక పక్క శ్రీ వేంకటేశ్వర స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం, మరోపక్క శివరాత్రి, శుభ ప్రదమైన శుక్రవారం కలసివచ్చిన దివ్యమైన రోజు కావున పెద్ద సంఖ్యలో స్వామివారి భక్తులు శ్రీ గిరి గిరి ప్రదక్షిణలో పాల్గొని శివ కేశవుల నామాలను స్మరిస్తూ శ్రీగిరి చేరి స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే





**సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 04:**చేగుంట మండలం చందాయ పేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేతకి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆరో వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్నటువంటి జాతరకు విచ్చేసినటువంటి శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు స్వామివారిని దర్శించుకొని కళ్యాణంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముదాం శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ యాదవ సంఘం సభ్యులు ఎర్ర కిష్టయ్య యాదయ్య నాగరాజు యాదవ్ మల్లేష్ యాదవ్ స్వామి యాదవ్ సత్తయ్య యాదయ్య మండల ముఖ్య నాయకులు నాయని రాజగోపాల్ డిష్ రాజు అశోక్ రెడ్డి మోహన్ రెడ్డి రణం శ్రీనివాస్ ఆలంశ్రీకాంత్ బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు దరఖాస్తు ప్రారంభించాలి..




**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 04:**అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన తో తాత్కాలికంగా దరఖాస్తు తీసుకున్న ఆన్ లైన్ ప్రక్రియ చేయలేదు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత పదేండ్లుగా చాలా మంది పేద ప్రజలకు రేషన్ కార్డు అమలు కాలేదు. అన్నీటికి కావాల్సిన రేషన్ కార్డు కోసం త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలలో గృహ జ్యోతి కిరాయి దారులకు బిల్లు రావడం ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి. కిరాయి దారులకు ఆదార్ కార్డు తో ఆన్ లైన్ ద్వారా అప్ డేట్ చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ కోసం పేద ప్రజలు గత ప్రభుత్వం లో మోసపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే ఆశతో ఉన్నారు.

## 8వ తేదీ "శ్రీగిరి గిరి ప్రదక్షిణ".

- శివరాత్రి, శ్రవణా నక్షత్రం, శుక్రవారం కలసిన పుణ్యదినం.
- స్వామి వారి దర్శనం అత్యంత శుభప్రదం.
- రాధా రమణ గుప్తా జంధ్యం.

**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ) మా ర్చి 04:**శ్రీ గిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల స్వామివారి నక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు శ్రీగిరి పాదపీఠం వద్ద గల శ్రీ బాపూజీ గోసంరక్షణ సంఘం గో శాల వద్ద నుండి ప్రారంభమై స్థానిక కోర్టు సెంటర్, జిల్లా కేంద్ర గ్రంథాలయం, కేశవ స్వామి పేట దేవాలయంల మీదుగా... భగీరథ సెంటర్ భగీరథ మహర్షి విగ్రహం ముందుగా... సీతారాంపురం శర్మ కాలేజీ క్రికెట్ గ్రౌండ్, గద్దలగుంట, కొణిజేడు బస్టాండ్ మీదుగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు భాజా భజంత్రీలతో, శంకు చక్ర నామాలు, పసుపు వర్ణ పతాకాలు పట్టుకొని స్వామివారిని స్తుతిస్తూ, నామస్మరణతో శ్రీ గిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగునని హిందూ ధార్మిక సంస్థయైన శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధారమణ గుప్తా జంధ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

వారు మాట్లాడుతూ 8వ తేదీ శుక్రవారం అత్యంత పుణ్య పర్వదినం శివరాత్రి అని తెలిపారు. ఒక పక్క శ్రీ వేంకటేశ్వర స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం, మరోపక్క శివరాత్రి, శుభ ప్రదమైన శుక్రవారం కలసివచ్చిన దివ్యమైన రోజు కావున పెద్ద సంఖ్యలో స్వామివారి భక్తులు శ్రీ గిరి గిరి ప్రదక్షిణలో పాల్గొని శివ కేశవుల నామాలను స్మరిస్తూ శ్రీగిరి చేరి స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్. ఎక్స్టర్నల్ మోనిటర్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాల్లో సుంకిశాల. మర్లపాడు. పహిల్మాన్ పురం. రెడ్లరేపాక.పల్లెంపు వలిగొండ ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించినారు.

ఆమె మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గమనించాలని కోరినారు. భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలని ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ వైద్య సిబ్బంది సూపర్వైజర్ సువర్ణ కుమారి.ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు. పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో సిటీ స్టైల్ జిమ్ మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ కైవసం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**భద్రాచలంలో సిటీ స్టైల్ జిమ్ వారు నిర్వహించిన ఆరు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జమ్ముకు మాస్టర్స్ టీం ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. 59 కేజీల విభాగంలో, ఎస్ భరత్ కుమార్ కు ప్రథమ స్థానం, 74 కేజీల విభాగంలో కే కాశి కుమార్కు ప్రథమ స్థానం, 105 కేజీల విభాగంలో ఎం పవన్ కు ద్వితీయ స్థానం, 105 కేజీల విభాగంలో బి ఆదిత్య కు తృతీయ స్థానం, 120 కేజీల విభాగంలో టీ నితిన్ కు ప్రథమ స్థానం, 74 కేజీల మహిళా విభాగంలో ఎం భూమికకు ప్రథమ స్థానం, మరియు మాస్టర్స్ విభాగాలలో, మాస్టర్స్ వన్ లో 74 కేజీల విభాగంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ప్రథమ స్థానం, మాస్టర్స్ వన్ విభాగంలో 105 కేజీల విభాగంలో జి శోభన్ నాయక్ ద్వితీయ స్థానం, మాస్టర్ టు విభాగంలో, 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణాజీకి ప్రథమ స్థానం, మాస్టర్ 2 విభాగంలో, 74 కేజీల విభాగంలో పి రామకృష్ణకు ద్వితీయ స్థానం, అంతేకాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్, సిటీ స్టైల్ జిమ్ కు చెందిన, ఎస్ భరత్ కుమార్ కవచం చేసుకున్నట్లు తెలిపారు.

## మల్లన్న ఆలయం వద్ద నూతన మోటర్ ను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 04:** చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో, మన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బోరు ఏపించడం జరిగింది మరియు నూతన మోటర్ ను కూడా వారే ఇప్పించారు అందుకుగాను మా మల్లన్న యాదవ కుల సభ్యులు ఆయనకు కృతజ్ఞత తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొర గొల్ల రాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చౌదరి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు దొర గొల్ల పోచయ్య యాదవ సంఘం అధ్యక్షుడు మఠం నాగరాజ్ దొర గొల్ల బిక్షపతి మఠం శ్రీశైలం దారమైన దేవరాజు మఠం అంజి ఈద కిష్టయ్య మఠం మల్లయ్య దొర గొల్ల గంగమల్లు నెల్లూరి స్వామి ఎర్ర గొల్ల యాదగిరి కుర్మా కుమార్, పెద్దోళ్ల మల్లేశం ఎర్రగుల యాదయ్య దొరగుల్ల స్వామి చెరుకూరి సిద్దయ్య మన్నే నర్సింలు దారమైన స్వామి మఠం స్వామి నెల్లూరి యాదయ్య, మిర్జాపల్లి యాదయ్య చెరుకూరి స్వామి మరియు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి-ACPS నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకుంటాం...




**సి కె న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్ :**గతంలో కురిసిన భారీ వర్షాలకు వరంగల్ జిల్లాలోని నిరుపేద ఆర్యవైశ్యులైన వృద్ధురాలైన శశిరేఖ ఇల్లు పూర్తిగా నేలమట్టం అయింది ప్రభుత్వం సహాయం అందలే ఆమె చాలా ఇబ్బందులు పడుతున్న విషయం మన సంస్థ దృష్టికి రావడంతో సుమారు మూడున్నర లక్షలు ఖర్చుపెట్టి ఇల్లు నిర్మాణం చేయాలని హనుమకొండ జిల్లా కమిటీ నిర్ణయించింది

%రాజూరా% జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ గారు హనుమకొండకు చెందిన అమ్మదొడ్డ శశిరేఖ ఇంటినిర్మాణానికి సంస్థ ద్వారా 50,000 వేల ఇస్తామని గతంలో ప్రకటించిన మొత్తాన్ని ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా అందజేశారు. దాతలు ముందుకు వచ్చి శశిరేఖ ఇంటి నిర్మాణానికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు... దయచేసి దాతలు ఎవరైనా ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాం....

# తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న నృసింహ సేవా వాహిని......

- సాలగ్రామ సన్నిధి లో 108 మంది చిన్నారులతో నృత్యనీరాజనం....
- సంస్కృతి,సాంప్రదాయాలు మనకు రెండు కళ్ళు లాంటివి... డా. కృష్ణ చైతన్య స్వామి....





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**భద్రాద్రి దివ్యక్షేత్రం లోని కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధిలో 108 మంది చిన్నారులతో 12 గంటల పాటు నిర్విరామంగా జరిగిన నృత్య నీరాజనం కార్యక్రమా నికి గాను శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అలానే తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులను అందుకున్నది. గతంలో 108 గ్రామాలలో 1008 మంది రైతులతో ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ను సొంతం చేసుకున్న నృసింహ సేవా వాహిని మరో సారి మన సంస్కృతి సాంప్రదాయాలను లోకానికి పరిచయం చేయాలని నృత్యనీరాజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిర్విరామంగా 12 గంటలపాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన చిన్నారుల చేత నృత్యనీరాజనం కార్యక్రమం అద్భుతంగా జరిపి మరో రికార్డును నెలకొల్పింది .ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ నిజంగా మన్యంలో సేవలు చేయడం మా నృసింహ సేవా వాహిని ఏనాడో చేసుకున్న పుణ్యమని, ఆపద అంటే అండగా నిలుస్తూ ఎన్నో ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాలు చేస్తున్న మా నృసింహ భక్త కుటుంబానికి ఈ అవార్డ్స్ అంకితమని వారి అండదండలే ఇన్ని కార్యక్రమాలు చేయడానికి కారణమని సమాజసేవలో మాతో పాటు నడుస్తూ సేవల%శీ%దిస్తున్న భక్త కుటుంబం దొరకడం మా అదృష్టమని అన్నారు.ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నృసింహ సేవా వాహిని బృందానికి పలువురు అభినందనలు తెలిపారు.తదనంతరం తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ మెంబెర్ %ు% చీఫ్ అబ్సర్వర్ టి. వి. అశోక్ కుమార్ చేతుల మీదుగా డా. కృష్ణ చైతన్య స్వామి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు %ు% తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు ను అందుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ కన్వీనర్స్ అనుమాండ్ల నాగరాజు, వనపర్తి పద్మావతి, పోకల శ్రీనివాస్, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ బృందం, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ అభినందనీయం.

- రామాలయం ఈవో సేవలు ప్రశంసనీయం.
- ఎస్.కె అజీమ్, ప్రధాన కార్యదర్శి, టిడిపి మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,**రామాలయంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ నిర్ణయం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన దేవస్థానం ఈవో రమాదేవి కృషి ప్రశంసనీయమని ప్రధాన కార్యదర్శి, టిడిపి మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎస్.కె అజీమ్ పేర్కొన్నారు. ఆలయం వద్ద మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు ఏర్పాటు, కూల్ పెయింటింగ్ వేయించటం భక్తులకు ఎంతగానో సౌకర్యార్థంగా ఉందని తెలిపారు. మంచి ఈవోలు ఉన్నప్పుడే... మంచి నిర్ణయాలు జరుగుతాయని తద్వారా భక్తులకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. భద్రాచలం ఆలయ ప్రగతికి ఈవో రమాదేవి చేస్తున్న కృషి మరవలేనిదని, భద్రాద్రి రాముని దీవెనలు ఎప్పుడూ ఈవో పట్ల ఉండాలని తెలిపారు. ఇటువంటి సమర్థవంతమైన అధికారులకు తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వెల్లడించారు.

# నూతన సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 04,**సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రజలు మరియు సిబ్బంది కొరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ సిబ్బంది మరియు ప్రజలందరూ పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలని అక్కడ లభించే బీమా పాలసీలలో సభ్యులుగా చేరి తమ భవిష్యత్తుకై భద్రత ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, మనీ ఆర్డర్, రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్ట్ మొదలగు సేవలు అందుబాటులో ఉంటాయని, తెలిపారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏవో గన్య,పోస్టల్ సూపరిండెంట్ ఖమ్మం బి. రవి కుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ కొత్తగూడెం రంజిత్ కుమార్ చౌదరి, పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్, పోస్ట్మాస్టర్ ఏం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# కోల్ శాంపిల్స్ కార్మికులు ఏఐటీయూసీ లో చేరిక.

- కోల్ శాంపిల్స్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.
- ఏ ఐ టియు సి డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**కోల్ శాంపిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని (ఏఐటీయూసీ )సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మణుగూరులో కోల్ శాంపిల్స్ కార్మికులు సోమవారం నాడు ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ , ఏఐటీయూసీజిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోల్ శాంపిల్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ సిస్టం ఎవరికి వచ్చిన వీరిని కంటిన్యూ చేయాలని వారు డిమాండ్ చేశారు.



కార్మిక హక్కుల సాధన కోసం మీకు అండగా ఏ ఐ టి యు సీ నిలుస్తుందని వారు అన్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని వేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష లు రాయల బిక్షం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామ్ నరసయ్య ఆఫీస్ బేరర్ నాగరాజు,ఏఐటీయూసీ మణుగూరు మండల ఉపాధ్యక్షులు ఆదర్ల సురేందర్,కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, ఎస్ కే సర్వర్ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.


# మట్టా గెలుపుతో కాలినడకన నెమలికి అభిమానులు.



ఇప్పటికే అరుణాచల గిరి ప్రదక్షిణ చేసిన అభిమానులు

**సి కి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి ఎమ్మెల్యే గా డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా గెలవడం పట్ల వారి అభిమానులు సత్తుపల్లి నుంచి శివమాల ధరించి నెమలి శ్రీ కృష్ణుని దేవాలయానికి కాలినడకన బయలుదేరారు. స్థానిక ద్వారకాపురి కాలనీకి చెందిన గాదె నాగు, దాది సందీప్ లు వారి అభిమాన నాయకురాలు గెలిస్తే శివమాల ధరించి మొక్కులు తీర్చుకుంటామని అనుకున్న మేరకు ఆదివారం సత్తుపల్లి నుంచి వారి మిత్రబృందంతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండల పరిధిలోని నెమలి శ్రీకృష్ణుని దేవాలయానికి సోమవారం చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పదవి లేకుండానే మట్టా కుటుంబం అదేవిధంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు 2 నియోజకవర్గాల్లో నిత్యం ప్రజల్లో ఉంటూ వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. వారి నాయకత్వ లక్షణాలకు ఆకర్షితులై వారి అడుగుజాడల్లో నడుస్తున్నామని, వారు ఇరువురు ఎమ్మెల్యేలుగా గెలిస్తే చూడాలని అనేక మొక్కలు మొక్కుకున్నామని తెలిపారు. ఈ మేరకు గత వారంలో అరుణాచలం గిరిప్రదక్షిణ కూడా చేశామని, వచ్చేవారంలో శ్రీశైలం ముక్కు చెల్లించుకుని శివమాల దీక్షను విరమించనున్నట్లు గాదె నాగు తెలిపారు. ఇటువంటి ఎమ్మెల్యేల ద్వారా సంక్షేమ పాలన సాధ్యపడుతుందని, వారి అభిమానులుగా చెప్పుకునేందుకు గర్వపడుతున్నామన్నారు.

# పిసా యాక్ట్ ని పకడ్బందీగా అమలు చేయాలి.




- అందరికీ ఒకే రీతిలో వర్తింప చేసేటట్టు ఈ చట్టం ఉండాలి.
- గ్రామసభ తీర్మానం లేకుండా పుల్లగూడా బయటికి పోవడానికి ఆస్కారం ఉండకూడదు.
- రాంచీ సదస్సులో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**జార?ండ్ రాష్ట్రం రాంచీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన మినిస్టర్ ఆఫ్ పంచాయతీరాజ్ అవగాహన సదస్సులో పిసా యాక్ట్ గురించి దాని అమలు గురించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల ఎంపీపీ ముక్తి సత్యం వివరంగా మాట్లాడారు.

ముక్తి సత్యం మాట్లాడుతూ బీర్సా ముండా అనే వ్యక్తి ఆదివాసుల కోసం జల్, జంగిల్,జమీన్ అనే నినాదం తో ఒక వరంగా నిలిచాడు.ఈ అడవి పై ఆదివాసులకి హక్కు ఉండాలని ఈ ఖనీజ సంపద వారికే కావాలని నినాదంతో కృషి చేశాడు. అదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం పిసా ఆక్ట్ తీసుకువచ్చింది ఏజెన్సీలో ఏ వస్తువైనా సంపద అయిన గ్రామసభ తీర్మానం లేకుండా తీసుకువెళ్లడాని కి వీలులేదని ఈ చట్టం తెలియజేస్తుంది.ఆదిలాబాద్ నుండి అశ్వరావుపేట వరకు ఆదివాసీలు అడవినే నమ్ముకుని 5వ జోన్ లో బ్రతుకుతున్నారు.పిసా రూల్ ప్రకారం ఏజెన్సీలో గ్రామసభ తీర్మానం లేకుండా ఏవరు ఏమి చేయకూడదనేది ప్రధానంగా వర్తిస్తుంది.కానీ ఈ పిసా యాక్ట్ ఉల్లంఘించి పాలకవర్గాలు కనిజ సంపదను అడవులను కొల్లగొడుతున్నారు.మైనింగ్లు తవ్వుతున్నారు అడిగిన ఆదివాసులపై కేసులు నమోదు చేస్తున్నారు. మైనింగ్ విషయంలో ఏజెన్సీ గ్రామాలలో ఎలాంటి తీర్మానం లేకుండా కార్పోరేట్ శక్తులు చట్టాలను ఉల్లంఘించి మైనింగ్లు తవ్వుతున్నారు ఆదివాసీలను అడవుల నుంచి ప్యాకేజీల పేరుతో బయటికి పంపే ప్రయత్నం చేస్తున్నారు. ఏజెన్సీ గ్రామాలలో కూడా పిసా చట్టాన్ని ఉల్లంఘించి కొంతమంది కార్పొరేట్ శక్తులు వారి స్వప్రయోజనాల కోసం లాభాలు అర్జించడం కోసం అడవులను ధ్వంసం చేస్తున్నారు అభివృద్ధి పేరుతో ఆదర్శ గ్రామాలుగా తీసుకొని ఇప్పటివరకు పైస నిధులు కూడా ఇవ్వని పరిస్థితి ఉన్నది. ఇదే ఏజెన్సీ గ్రామాలలో ఆదివాసీలు వంటచేరుకు కోసం కర్ర తెచ్చుకున్న కేసులు నమోదు చేస్తున్నారు బతకడం కోసం భూమిని సాగు చేసుకున్న కేసులు నమోదు చేస్తున్నారు. అలా అన్ని గ్రామాలలో ఆదివాసుల పై కేసులు ఉన్నాయి. అదే క్రమంలో అడవులను ధ్వంసం చేసి కనీసం పాదం దోసుకుపోతున్న మైనింగ్ లో ఏర్పాటు చేస్తున్న ఎందుకు వారిపైన కేసులు నమోదు చేయడం లేదని ఆయన అన్నారు. పిసా యాక్టును పకడ్బందీగా అమలు చేయాలని అది కేంద్ర ప్రభుత్వమే చేయాలని పంచాయతీ ఆఫ్ మినిస్టర్ సదస్సులో ఇక్కడ ఉన్నటువంటి సెంట్రల్ సెక్రటరీలకు తెలియజేస్తున్నాను.

# మహిళలు వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధివాలి.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 04,** మహిళలు ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా ప్రభుత్వం కలిపిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెంది తమ కుటుంబాలను పోషించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.

సోమవారం నాడు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు ఐటీడీఏ కార్యాలయంలో జిసిసి ద్వారా తయారు చేసిన వివిధ వస్తువులను ఆయన పరిశీలించి కొనుగోలు చేసిన అనంతరం మాట్లాడుతూ మహిళలు అందరూ కలిసికట్టుగా మరియు గ్రూపుగా ఉండి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలను అందిపుచ్చుకొని జీవనోపాధి కల్పించు కోవాలని ఆయన అన్నారు. గ్రూప్ మహిళలు అందరూ సొంతంగా పది శాతం కంట్రి బ్యూషన్ మరియు 30% బ్యాంకుల సహకారంతో రుణంపొంది 60 శాతం సబ్సిడీతో 25 లక్షల రూపాయల రుణం తీసుకొని చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని సబ్బులు, నూనెలు, మరియు గృహ అవసరాలకు అవసరం అయ్యే ముడి సరుకులు తయారు చేసుకొని వాటిని సరసమైన ధరలకు అమ్మకం చేసి తమ కుటుంబాలకు జీవనోపాధి కల్పించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ మహిళలకు ఆయన అభినందిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మహిళలు అందరూ తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అలాగే తోటి మహిళలను గ్రూపులుగా చేసి వారిని కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. అంతకుముందు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పోదేం వీరయ్య గ్రూప్ మహిళలు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, మరియు యూనిట్ అధికారులు, గ్రూప్ మహిళలు తాటి రాజేశ్వరి, బేబీ రాణి, పి. విజయలక్ష్మి, గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 04,**భద్రాచలం చర్లరోడ్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల లో ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థుల తల్లి దండ్రులతో జ్యోతి -ప్రజ్వలన చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ పిల్లలకి తల్లిదండ్రుల యొక్క శ్రమ వారి యొక్క ప్రేమ అనురాగాలు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పెంచి పెద్ద వారిని వారి అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటారు. పెద్దవారైన తర్వాత తల్లిదండ్రులును విడిచి, తల్లిదండ్రులను పట్టించు కోకుండా ఒంటరిగా వదిలేస్తుశారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల, పిల్లల యొక్క ప్రేమానురాగాలు గుర్తుచేసేలా ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాలు నిర్వహిస్తూన్నాయన్నారు. తల్లిదండ్రుల యొక్క పాదాలని పుష్పాలతో పూజించారు. పిల్లలు తల్లిదండ్రులపై ఉన్నప్రేమను చాటుకున్నారు. కొందరు పిల్లలు తల్లిదండ్రులకు చిరు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిల్లలు వారి పైనా చూపించిన ప్రేమకి ఆనంద భాష్పాలు రాల్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటకృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జి కృష్ణ, ఉపాద్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలి...





జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే జిల్లా

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 04:**ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి 45 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో రెవిన్యూ శాఖ 34, పోలీసు శాఖ 3, జిల్లా పంచాయితీ అధికారి 2, పౌర సరఫరాలు, మైనారిటీ శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, యాదాద్రి దేవస్థానం, భువనగిరి మున్సిపాలిటీ, నీటి పారుదల శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.అనంతరం ఆయన జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని అందించే ఫిర్యాదులు, దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాదు ప్రజాభవన్ నుండి వచ్చే ఫిర్యాదులను కూడా ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని, తీసుకున్న చర్యలపై కలెక్టరేటు పరిపాలన అధికారికి నివేదిక అందించాలని, ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జయశ్రీ, జగన్నాథరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహనప్రసాద్, సూపరింటెండెంట్ రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా నియామకం జరిగిన జూనియర్ అసిస్టెంట్ లకు ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వాహణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**సోమవారం పైలట్ కాలనీ సింగరేణి కాలరీస్ ఎంవిటిసి శిక్షణ కేంద్రం నందు ఈ నెల 04.03.202 నుండి 08.03.2024 వరకు 5 రోజులు పాటు ఎంవిటిసి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణ తరగతుల కార్యక్రమంను మంగళవారం నాడు ప్రారంభించారు.ఈ సంధర్భంగా డి జి ఎం ( పర్ ) మరియు అధికార ప్రతినిధి ఎస్. రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో అంతర్గత ఉద్యోగులు నూతనంగా జూనియర్ అస్సిస్టెంట్గా నియామకం అయినందుకు అందరికీ అభినందనలు తెలియజేసినారు. సింగరేణిలో జూనియర్ అస్సిస్టెంట్ గా నియమించబడడం ఎంతో సంతోషమని తెలియజేసినారు. మహిళలకు ముఖ్యంగా ఓర్పు సహనం ఎంతో ఉంటుంది. అందువలన వారు తమ యొక్క విధి నిర్వాహణలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని వారికి ఇండక్షన్ ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా సింగరేణి గురించి అవగాహన కలుగుతుందని తెలియజేశారు . క్లరికల్ ఉద్యోగం చాలా భాధ్యతాయుతమైనదని తెలియ చేసినారు. సింగరేణి సహజంగా బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా ప్రక్రియ చేయుడం జరుగుతుందని దీని కొరకు ఉద్యోగులు, సుపర్వైజర్లు, అధికారులు అహర్నిశలు శ్రమ పడుతుంటారని తెలియజేశారు. కానీ క్లారికల్ సిబ్బంది ఉద్యోగులకు రావాల్సిన జీత భత్యాలు సంక్షేమ కార్యక్రమంలు, పదోన్నతులు, లీవ్ లు, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు టెర్మినల్ బెనిఫిట్స్, మొదలుగున్నవి త్వరగా చెల్లింపు చేయు విధంగా కృషి చేయాలని కోరినారు. అదే విధంగా కాంట్రాక్టర్లకు, వినియోగదారులకు జరుగు వివిధ చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని కోరినారు.

సింగరేణిలో గనులు మరియు డిపార్ట్మెంట్ల నందు అనేక రకమైన క్లరికల్ విధులు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా సింగరేణి యందు అన్నీ కార్యక్రమంలు కంప్యూటి కరన చేశారు. కావున కంప్యూటర్ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, అలాగే సింగరేణిలో ఉద్యోగుల జీత భత్యాలు, లీవ్ లు, పదోన్నతులు, కాంట్రాక్టు బిల్లులు మొదలగున్నవి ఎస్ ఏ పీ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. కావున జూనియర్ అస్సిస్టెంట్లు అందరూ పూర్తిగా ఎస్ ఏ పీ లో నైపుణ్యత సాధించాలని కోరినారు. అలాగే తమ దగ్గరకు వచ్చు ఉద్యోగులతో కానీ, మాజీ ఉద్యోగులు కానీ కాంట్రాక్టర్లకు గాని సహనంతో వారికి సమాధానాలు చెబుతూ వారి పనులు సత్వరంగ పూర్తి చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో డీజీఎం క్వాలిటీ వెంగళ్ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, విటిసి మేనేజర్ నాగేశ్వర రావు, పాల్గొన్నారు.

# ఈనెల 7న కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షను జయప్రదం చేయండి..

- ఎంఏ ఇక్బాల్ వేదిక జిల్లా కన్వీనర్



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 04:**ఈనెల ఏడో తారీఖున జిల్లాలోని వక్ఫ భూముల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని అనేక గ్రామాలలో అన్యాక్రాంత మవుతున్న వందలాది ఎకరాల వక్ఫ భూముల ను కాపాడాలని జిల్లాలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం వక్స్ బొర్డు అధికారుల అవినీతి వల్ల భూమి కబ్జా చేయబడుతుందని భూములను కాపాడవలసిన అధికారులు అవినీతి మత్తులో తూగుతున్నారని ఈ అవినీతి అధికారుల వల్ల వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం ప్రజల సమిష్టి ఆస్తి భవిష్యత్తులో కనుమరుగవుతుందని దీని కాపాడవలసిందిగా కోరుతూ ఈ నెల ఏడవ తారీఖున జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లావ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనారిటీల వక్ఫ బోర్డ్ కు సంబంధించిన భూ సమస్యలపై మైనార్టీలతో కలిసి సామూహిక నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ భూములను కాపాడడం కోసం వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ భూములను సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని భూ కబ్జాదారుల చెరువులో ఉన్న భూమిని విడిపించాలని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ భూముల విషయంలో కబ్జాదారులకు అండగా నిలుస్తూ అవినీతికి పాల్పడుతున్న వక్ఫ బోర్డ్ అధికారులను విధుల నుండి తొలగించాలని ఈ భూములను కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేదిక డిమాండ్ చేస్తుంది అని అన్నారు...

# కరాటే పోటీల్లో బాలభారతి విద్యార్థుల ప్రతిభ



అభినందించిన కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్




**ఖమ్మం / తల్లాడ మార్చి 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. అండర్ 14 విభాగంలో వేదార్యన్ శ్రీరంగ, సిద్ధార్థ, ఉదయ్ చరిత, సాయి విగ్నేష్ గోల్డ్ మెడల్ సాధించారు. మను, ధనుష్, హితేష్ శ్రీరంగ, అక్షిత, సిద్ధార్థ బ్రోజ్ మెడల్ సాధించారు. వీరితోపాటు మరో ఐదుగురు సిల్వర్ నలుగురు బ్రాంచ్ మెడల్ సాధించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి చదువుతోపాటు అన్నిటిలో రాణించడం సంతోషకరమని అన్నారు. అభినందించిన వారిలో కేఎస్ఎం విద్యాసంస్థల డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్లూరు రామారావు, ఇన్చార్జి లగడపాటి మాధవి, కరాటే కోచ్ బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలి...

- పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి..
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 04:**ఉపాధి హామీ కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని పటేల్ గూడెంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు పని ప్రదేశాన్ని పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరము ఉపాధి హామీ పనికి నిధుల కోత విధిస్తూ కొత్త కొత్త జీవోలను విడుదల చేస్తూ చట్టాన్ని నీరుగాలుస్తున్నారు వారం వారం చేసిన పని డబ్బులు చెల్లించాలని ఉన్న మూడు నాలుగు నెలలు గడుస్తున్న డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని పని ప్రదేశం దగ్గర తాగడానికి మంచినీళ్లు నీడ కోసం తింటు మెడికల్ కి ఇట్లు చంటి పిల్లల్ని ఎత్తుకోవడానికి కూడా పని మనిషిని వంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు సంవత్సరానికి ?200 పని దినాలు కల్పించాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు మంజూరు కేటాయించాలని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ ఒడుగుల శ్రీనివాస్ బీమగానే లత బొల్లం విజయ బాలగోని భారతమ్మ పిక్కమంగా నిలిగొండ పూలమ్మ కాలు అనిత గౌతమి సరితమ పిక్క మమత బండ వెంకటేష్, బొమ్మ కంటి సత్య గోసుగంటి భాగ్య ఎంటిక పద్మ ఉప్పలమ్మ కవిత నిలుగొండ మంజుల లక్ష్మి కొత్త లత తదితరులు పాల్గొన్నారు

# రాకేష్ ని సన్మానించిన యూనివర్సల్ యాజమాన్యం





**ఖమ్మం / తల్లాడ మార్చి 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**హైదరాబాద్ లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచిన తల్లాడ యూనివర్సల్ పూర్వ విద్యార్థి కె. రాకేష్ ను పాఠశాల యాజమాన్యం సోమవారం సన్మానించారు. కరాటే మాస్టర్ జి శ్రీకాంత్ శిక్షణలో కరాటే నేర్చుకొని సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానంలో నిలిచిన ఆయనను యూనివర్సల్ కరెస్పాండంట్ టీకే ప్రసన్నన్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చతువుతోపాటు మార్శల్ ఆర్ట్స్ లో కూడా ముందుండాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో ఎల్ కె జీ నుండి టెన్త్ వరకు చదివిన రాకేష్ ప్రస్తుతం ఏం బి బి ఎస్ ద్వితీయ సంవత్సరం చతువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఛాంపియన్షిప్ షిప్ తీసుకొచ్చిన రాకేష్ ను డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, ఉపాధ్యాయులు అభినందిచారు.

# గ్యాస్, ఉచిత కరెంటు హామీల అమలుపై హర్షం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగడి నాగరాజు



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 04:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజుల పూర్తి కాకముందే నాలుగు హామీలు నెరవేర్చడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగడి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా ఉచిత హామీలను అమలు చేస్తూ వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 500 కు గ్యాస్ 200 యూనిట్లు ఉచిత కరెంటు హామీల ఫైలు పై సంతకం చేశారని అన్నారు.ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నందుకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న గురుకుల లెక్చరర్స్



**ఖమ్మం / తల్లాడ మార్చి 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల లెక్చరర్స్ ఉద్యోగాలు సాధించిన తల్లాడ మండల లెక్చరర్స్ కు సోమవారం నియామక పత్రాలను అందుకున్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి చెందిన పలువురు ఉద్యోగులు నియామక పత్రాలను అందుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతులమీదుగా పత్రాలను అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చూడాలి

అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:** మంచి నీటి సమస్యపై ప్రత్యేక సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో ఎంపీపీ గూడెం శ్రీనివాస్ మండల కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలు దృష్ట్యా మండలంలో ఎక్కడ నీటి సమస్య రాకూడదనీ పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని ఇంకా బోర్ మోటార్ సదుపాయం గ్రామాలలో అత్యవసరం అయితే మాకు వెంటనే వ్రాసి ఇచ్చినట్లయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేపిస్తమని తెలిపినారు.ఇట్టి సమావేశం



ఎంపిడిఓ లావణ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తుమ్మల శ్రీనివాస్ ,శ్రీనివాస రెడ్డి ,ఆర్ డబ్ల్యు.యస్ ఏ.ఇ.శ్యామల మరియు పంచాయితీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డీఈఓ, జీసీడీఓ లపై చర్యలు తీసుకోవాలి.

- కెజిబివిలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని అడిగితే పదవ తరగతి విద్యార్థులను టార్గెట్ చేసి ఇంటర్నల్ మార్కులు తగ్గించడం సరికాదు.
- విద్యార్థులు,తల్లిదండ్రులు ఏడుస్తున్నా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా డీఆర్వో కు జిల్లా విద్యాశాఖ అధికారి,జీసీడీఓ లపై చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం డీఆర్వో తో మాట్లాడుతూ జిల్లాలో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఎక్కడా నిత్యావసర వస్తువుల టెండర్లు సక్రమంగా వేయడం లేదనీ, విద్యార్థులకు వారాల తరబడి కోడిగుడ్లు, అరటిపండ్లు అందడం లేదనీ. టెండర్లు సక్రమంగా వేయడం లేదు అని కస్తూర్బా గాంధీ విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్స్ పై అధికారులు దృష్టికి తీసుకువెళ్ళడం లేదనీ. కానీ విద్యార్థులకు మెనూ ప్రకారం అరటి పండు, కోడిగుడ్లు,అన్ని రకాల కూరగాయలు అందిస్తున్నట్లు బిల్స్ క్లెయిమ్ చేస్తున్నట్లు పిర్యాదు చేసారు. ఈ విద్యాసంస్థల పర్యవేక్షణ చూడాల్సిన డీఈఓ, జీసీడీఓ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ. బూర్గంపాడు మండల కేంద్రంలో పినపాక పట్టి నగర్ కెజిబివి లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనీ. అడిగిన విద్యార్థులను అక్కడ పనిచేసే సిబ్బంది టార్గెట్ చేసి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులు తగ్గిస్తున్నారనీ. ఇంటర్నల్ మార్కులు తగ్గించిన విషయం గమనించి తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియజేసారనీ, ఓ విద్యార్థిని గార్డియన్ వినతి పత్రం ద్వారా పై అధికారులకు సమాచారం అందించారనీ. పై అధికారులు మందలించడంతో తిరిగి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ సవరించారనీ. అదే పాఠశాలలో విద్యార్థులకు మినరల్ మంచినీరు సౌకర్యం లేదనీ, సాధారణం ఉపయోగించే నీటి సమస్య ఉందనీ, మెనూ పాటించడం లేదనీ, సెక్యూరిటీ సిబ్బంది ఉండట్లేదనీ, అనర్హులైన ఏఎన్ఎం ను నియమించారనీ. మార్కులు తగ్గిస్తామని పదేపదే విద్యార్థులను ఉపాధ్యాయులు బెదిరించడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురౌతున్నారని తెలిపారు. తమరు తక్షణమే ఈ అంశంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి, జిల్లాలోని కెజిబివిలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు.

# చింత లక్ష్మమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సహచరుడు శేషగిరి రాజుని ఓదార్చిన జూలకంటి రంగారెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:** మఠంపల్లి మండల కేంద్రం లోని.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింత శేషగిరి రాజు సతీమణి చింతా లక్ష్మమ్మ సోమవారం రాత్రి తెల్లవారుజామున గుండెపోటుతో మరణించడం జరిగింది. వారికి సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ క్రింద వేసిన పంట పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని ఆ కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆదుకోవాలని కోరారు నీటి సమస్యతో బాధపడుతున్న రైతులు చేతికి వచ్చిన పంట కళ్ళముందే ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతులు దిగులు పడుతున్నారని ఆయన తెలిపారు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జోక్యం చేసుకొని త్వరగా ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరినారు పదేళ్లుగా రేషన్ కార్డు అందకపోవడంతో ఉచిత వైద్యం విద్య ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ఎన్నో కుటుంబాలు దూరమయ్యాయి కుటుంబాల సంఖ్య పెరుగుతున్న స్థాయిలో ఆహార భద్రత కార్డులు జారీ కాలేదు దీంతో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారంతా ఏళ్ల తరబడి ఆశగా ఎదురుచూస్తున్నారనీ ఆరోగ్య శ్రీ పథకం కింద మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందలేక ఆర్థికంగా నష్ట పోతున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మండల కమిటీ సభ్యులు సయ్యద్ .రన్ మియా కే వెంకట్ రెడ్డి పొదిల రవి.కంటూ కోటయ్య పొడి శెట్టి రాము గుర్రం లింగమ్మ చల్ల లింగయ్య స్తూపం వెంకటరెడ్డి అశోక్ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# అభివృద్ధికి ఆకర్షితులై మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:** హైదరాబాద్ సెక్రటేరియట్ లోని రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య మంజీ నాయక్ ఆధ్వర్యంలో చెన్నై పాలెం గ్రామం నుండి హైదరాబాద్ లోని సెక్రటేరియెట్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వారికి పార్టీ కండువాగప్పి సాధారంగా ఆహ్వానించి శుభా కాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాలోతు జ్యోతి శ్రీనివాస్ నాయక్ బానోతు తులసిరామ్ నాయక్ సిరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బానోతు నాగు భూక్య లోకనాథం మాలోతు నాగేశ్వరరావు మాలోతు దశరథ మాలోతు వీరన్న భూక్య మహేష్ బాబు భుక్య ఆనంద్ భూక్య డగన మాలోతు మాంగు మాలోతు ఉపేందర్ మాలోతు శారద మాలోతు మాంగు మండలంలోని తుమ్మల తండా గ్రామానికి చెందిన మూడ్ నాగేశ్వరరావు గుగులోతు రవి తదితరులు మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్ సారథ్యంలో మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో పెడతాం అన్నారు.లి

కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నందుకు మఠంపల్లి మండల అధ్యక్షులు రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాముద్దీన్ దొంగరి వెంకటేశ్వర్లు ధరావత్ నవీన్ నాయక్ ఒంటిపులి శ్రీనివాస్ మాలోతు నాగు నాయక్ బానోతు భాస్కర్ నాయక్ వల్లపు దాసు దుర్గయ్య గౌడ్ మాజీ సర్పంచ్ బానోతు నాగు నాయక్ భూక్యా నాగు నాయక్ భూక్య రవి నాయక్ కుక్కడపు హనుమాన్ సింగ్ తుమ్మల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి సైదా ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తా





**మంత్రి ఉత్తమ్ పద్మావతి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తా**

**మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**

**మూడో వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ కావడం హర్షణీయం వార్డ్ ప్రజలు**

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:**నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని మంత్రి ఉత్తమ్ పద్మావతిల సహకార ఆశీర్వాదంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.సోమవారం

మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి వైస్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా మూడవ వార్డ్ ప్రజలు పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కోతి సంపత్ రెడ్డి సేవలని కొనియాడారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ మూడవ వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నుకున్న నాటి నుండి నేటి వరకు ప్రజలందరూ సహకరిస్తూ ఆదరాభిమానాలు నాపై చూపుతున్నారని ఇకపై పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తానని మీ అందరి ఆశీస్సులు నాపై ఉండాలని అభివృద్ధికి సహకరించాలని మీ వెంటే నేనుంటానని ప్రతి పనిలో తోడుంటానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు కుటుంబ సమేతంగా సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలానికి అధిక నిధులు మంజూరు

ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్ మండలానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరైనట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలిపారు.హుజూర్నగర్ మండలంలో వివిధ గ్రామాలకు మంజూరైన నిధుల వివరాలు.

మాచవరం 1,50,000 అమరవరం మూడు లక్షలు 50 వేలు లక్కవరం 2 లక్షలు అంజలి పురం 2 లక్షలు సీతారామపురం 2 లక్షలు కరక్కాయల గూడెం 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని. నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంపీపీ కోరారు.

# ప్రజా నాయకుడి వెంటే నడుస్తాం, కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం..





- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరికలు..
- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి..

**(శేరిలింగంపల్లి సీ కే న్యూస్ :**లిహాఫీజ్ పెట్ డివిజన్ రామకృష్ణ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణు రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి ఈరోజు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రామకృష్ణ నగర్,హాఫీజ్ పెట్ డివిజన్.

లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,హాఫీజ్ పెట్ డివిజన్ అభివృద్ధికి 2009 నుంచి మాపై నమ్మకంతో మా వెంటా నడుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిశేరిలింగంపల్లి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతా,హాఫీజ్ పెట్ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తానని,నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ముమ్మరంగా పూర్తి చేసేలా కృషి చేస్తామని,హాఫీజ్ పెట్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ,మౌళికవసతులు కల్పనకు పెద్దపీట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా,ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని,సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో మనెపల్లి సాంబశివరావు,శ్రీనివాస్ గౌడ్,రాంబాబు,నాగేశ్వరరావు,వీరభద్రరావు,విష్ణు, ఆనంద్ రావు,కేన్నడీ,రామసుబ్బారెడ్డి,ప్రకాష్,విష్ణు,వెంకట్రామిరెడ్డి,ఉపేందుర్,నారాయణ,చంద్రమోహన్,కోటేశ్వరరావు,సత్యనారాయణ,శ్రీనివాస్ రావు,గాంధీ,నరేష్,శివ,కళ్యాణ్,సుమన్,శ్రీనివాస్ రెడ్డి,తిరుమల రెడ్డి,శశిధర్ రెడ్డి,రంగారావు,ప్రభాకర్,దశరథ్ రామ్,బాషా,అలీ,సాదిక్,రమేష్ బాబు,కృష్ణ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ కుమార్,నరేందర్ కుమార్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..